

పారిశ్రామిక హబ్‌గా మాకవరపాలెం

- స్పీకర్ అయ్యన్నపాత్రుడు
- రూ. 1234 కోట్ల భారీ పెట్టుబడితో డోజ్కో ప్రాజెక్టు
- 150 ఎకరాల్లో ఎర్త్‌మూవింగ్ పరికరాల తయారీ యూనిట్
- స్పీకర్‌ను కలిసిన డోజ్కో కంపెనీ డైరెక్టర్లు

విశాలాంధ్ర-నర్సీపట్నం: అనకాపల్లి జిల్లా పారిశ్రామిక ముఖచిత్రం మారబోతోందని, ముఖ్యంగా మాకవరపాలెం ప్రాంతం పరిశ్రమల హబ్‌గా రూపుదిద్దుకుంటోందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాడు నర్సీపట్నం లోని క్యాంపు కార్యాలయంలో డోజ్కో కంపెనీ డైరెక్టర్లు ఆర్.కె. బంగూరు, ఎన్.జి. బంగూరు స్పీకర్ని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో భారీ ఎర్త్‌మూవింగ్ పరికరాలు మరియు విడిభాగాల తయారీ యూనిట్‌ను స్థాపించేందుకు ప్రముఖ సంస్థ డోజ్కో (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో కంపెనీ ప్రతినిధులు అయ్యన్నపాత్రుడుతో సమావేశమై ప్రాజెక్టు వివరాలను చర్చించారు. అనకాపల్లి జిల్లా మాకవరపాలెం వద్ద సుమారు 150 ఎకరాల విస్తీర్ణంలో, రూ. 1234 కోట్ల భారీ పెట్టుబడితో ఈ ప్రాజెక్టును నెలకొల్పనున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే 100 ఎకరాలకు జీవో జారీ చేయగా, మిగిలిన 50 ఎకరాలకు త్వరలోనే అనుమతులు రానున్నాయని ఈ సందర్భంగా చర్చించారు. నర్సీపట్నం ప్రాంతంలో ఇంతటి భారీ కంపెనీ ఏర్పాటుకు సహకరించి, స్థలం కేటాయించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, స్పీకర్ అయ్యన్నపాత్రుడు కి డోజ్కో డైరెక్టర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. ఈ భారీ పరిశ్రమ రాకతో మాకవరపాలెం ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా, స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కంపెనీ కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోజ్కో జనరల్ మేనేజర్ ఎం. చంద్రశేఖర్ , ఆర్డీవో వి.వి. రమణ, తాసిల్దార్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు అంతా కృషిచేద్దాం....

సిపిఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు

విశాలాంధ్ర -అనకాపల్లి: బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో గల సిపిఐ కార్యాలయంలో శనివారం జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరంఆయన మాట్లాడుతూ. భారత రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘ సంస్కర్త, న్యాయ నిపుణుడు, ఆర్థిక వేత్త, జ్యూరిస్టుగా, రచయితగా, రాజకీయ నాయకుడిగా, సామాజిక కార్యకర్తగా, దళిత ప్రజలు హక్కుల కోసం పోరాడిన యోధుడు, భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో, భారత దేశ మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. బౌద్ధమతంలోకి మారి దళిత బౌద్ధ ఉద్యమానికి మార్గ దర్శకత్వం వహించారని, అందుకే అంబేద్కర్ ను భారత రాజ్యాంగ పితామహుడు అని పిలుస్తారని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం మనమందరం కృషిచేసి సమాజ సేవలో ఉండాలని పిలుపునిచ్చారు. పట్టణ కార్యదర్శి తాకాసి వెంకటేశ్వరరావు, నాయకులు వై. ఎన్. భద్రం, మండల కార్యదర్శి వియ్యపురాజు, న్యాయవాది శేఖర్ మంత్రి సాయి మాట్లాడుతూ అపారమైన మేధా సంపత్తులు కలిగిన అంబేద్కర్ నిరంతరము దేశ శ్రేయస్సు కోసమే పాటు పడ్డారని కొనియాడారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కోరిబిల్లి శంకర్రావు, నరాల శెట్టి సత్యనారాయణ, ముత్తుర్తి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం : సీపీఐ

విశాలాంధ్ర-పాయకరావుపేట: నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69 వ వర్ధంతి సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు రావు జగ్గారావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు వడలి శివ ప్రకాష్, సిపిఐ మండల కార్యదర్శి వెలుగుల అర్జునరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలు అందరిపైనా ఉందన్నారు. దేశ భవిష్యత్తు కోసం, సమ సమాజం నిర్మాణం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు అంబేద్కర్ అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోకపోతే దేశ భవిష్యత్తు శూన్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పాయకరావుపేట కార్యదర్శి ఎ.నవీన్, వి.రాజు, వి.కిరణ్, కె.ఏసుబాబు, పి.సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర-కె. కోటపాడు: రబీలో రైతులు మెట్ట ప్రాంతంలో సాగు చేయుటకు వేరుశనగ. మినుములు. పెసలు అందుబాటులో ఉన్నాయని కావలసిన రైతులు రైతు సేవ కేంద్రాల వద్ద వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు. ఆయన శనివారము స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 30 కేజీల వేరుశనగ విత్తనాలు2760 రూపాయలు కాగా అందులో ప్రభుత్వం1104 రూపాయలు సబ్సిడీ ఇస్తుందని రైతు1656 చెల్లించాలన్నారు. అలాగే మినుములు4 కేజీలు పూర్తి ధర552 కాగా సబ్సిడీ-165 పోను రైతు386 రూపాయలు చెల్లించాలన్నారు. పెసలు నాలుగు కేజీల బ్యాగు అసలు ధర540 కాగా అందులో162 సబ్సిడీ పోను378 రూపాయలు రైతు చెల్లించాలని ఆయన తెలిపారు. కావలసిన రైతులు వారి యొక్క ఆధార్ వన్ బి జిరాక్స్ తో డబ్బు చెల్లించి ఆయా రైతు సేవా కేంద్రాల వద్ద తీసుకోవాలన్నారు.

బాల్య వివాహాల నివారణకు సహకరించాలి

విశాలాంధ్ర -రావికమతం: బాల్య వివాహరహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొత్తకోట ఐసిడిఎస్ సెక్టార్ సూపర్ వైజర్ ఉన్నిషా బేగం అన్నారు. రావికమతం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ మంగతాయారు ఆదేశాల మేరకు శనివారం కొత్తకోట గ్రామంలో పలు అంగన్వాడీ కేంద్రాలలో బాల్య వివాహాలు చేయడం వలన కలిగే అనర్ధాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టపరమైన నేరమన్నారు. ఆడపిల్లలకు మంచి విద్యను అందించాలన్నారు. తద్వారా మంచి ప్రయోజకులను చేయాలని కోరారు.బాల్యవివాహాలకు పాల్పడిన, ప్రోత్సహించినా బాల్య వివాహాల నిషేధిత చట్టం 2006 ప్రకారం శిక్షార్హులవుతార న్నారు.అనంతరం మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో పలువురు మహిళలు పాల్గొన్నారు.

చెర్లోపాలెంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సూర్యచంద్ర నివాళులు

విశాలాంధ్ర-నాతవరం : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం నాతవరం మండలం చెర్లోపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ భారతదేశంలో బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేనని ప్రశంసించారు. యువత రాజ్యాంగా నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఎం.లోవరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎస్ కే.రఫీ, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఎస్ఎం.గంగాధర్, డిజిటల్ అసిస్టెంట్ సిహెచ్. వెంకటేష్, వీఆర్వో పి.నూకరాజు, జనసేన నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ద్వారకా నగర్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీలు

విశాలాంధ్ర-చోడవరం: చోడవరం శివారు ద్వారకా నగర్ నివాసితుల సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. ద్వారకానగర్ లో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు శనివారం ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు ద్వారక నగర్ కాలనీలో పర్యటించారు. ప్రజల నుండి ఇళ్ల పట్టాలు, తాగునీటి కొళాయిలు, డ్రైనేజీ, విద్యుత్.... తదితర కనీస సదుపాయాలపై ఎమ్మెల్యేకు విన్నవించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే రాజు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, వార్డు మెంబర్ తానావరపు శ్రీనివాసరావు, సకురు కోటేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పై కేసు నమోదు చేయించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఎమ్మెల్యే ఆగ్రహం



విశాలాంధ్ర-యలమంచిలి : యలమంచిలిలో రేషన్ బియ్యం యదేచ్ఛగా అక్రమ రవాణా జరగడంపై ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఓ రైస్ మిల్లు వద్ద అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యం బస్తాలను జనసేన నాయకులు గుర్తించి ఎమ్మెల్యేకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఆయన రైస్ మిల్లు వద్దకు వచ్చి యజమానిని నిలదీశారు. దీనిపై కేసు నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు.

రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందించిన విద్యాశాఖ అధికారులు

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో రేవు పోలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐశ్వర్య ,దుర్గాప్రసాద్, భారతి ఇటీవల నిర్వహించిన కౌశల్ పోటీలలో విజయం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు అనకాపల్లిలో జరిగిన సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు మరియు ఉపవిద్యా శాఖ అధికారి అప్పారావు మొదటి బహుమతి సాధించిన ఐశ్వర్య దుర్గాప్రసాద్ లకు ఒక్కొక్కరికి 1500 రూపాయలు, ద్వితీయ బహుమతి సాధించిన భారతి కి రూ.1000 ఆర్థిక నగదు మరియు బహుమతులు అందించి అభినందించారు.ఉపాధ్యాయ బృందాన్ని శిక్షణ ఇచ్చిన స్వర? గౌరీ ని ప్రశంసించి ప్రభుత్వ పాఠశాల కీర్తి ప్రతిష్టలను సమాజంలో ఉన్నత స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.

దేశ రక్షణకు యువత ముందుకు రావాలి : తాసిల్దార్

విశాలాంధ్ర-సబ్బవరం: దేశ రక్షణకు యువత ముందుకు రావాలని స్థానిక తాసిల్దార్ బి. చిన్నికృష? అన్నారు. మండలంలోని స్థానిక రేంజర్స్ డిఫెన్స్ అకాడమీ మరియు జూనియర్ కాలేజీలో ఇటీవల ఆర్మీకి ఎంపికైన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పోతల సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో కష్టపడి తమ లక్ష్యాలను నెరవేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ ఏడాది రేంజర్స్ డిఫెన్స్ ఈ అకాడమీలో శిక్షణ పొందిన విద్యార్థులు 14 మంది ఆర్మీకి టెక్నికల్ కి ఎంపికవడంఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా ఆర్మీకి ఎంపికైన లక్ష్మణరావును ఆయన అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం మేజర్ పంచాయతీ గ్రామ టిడిపి అధ్యక్షులు పోతల కనకరాజు, రేంజర్స్ డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపాల్ సూర్య ప్రకాష్, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గాను పురస్కారం

విశాలాంధ్ర-నాతవరం: నాతవరం పోలీస్ స్టేషన్లో హోమ్ గార్డ్ గా పనిచేస్తున్న అనిమిరెడ్డి వరహాల బాబు జిల్లా ఎస్పీ చేతుల మీదగా సేవా పురస్కారం, నగదు పురస్కారం అందుకోవడం జరిగింది. నాతవరం పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను అవార్డు అందుకోవడం జరిగిందని, శనివారం నాతవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై.తారకేశ్వరరావు తెలిపారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని మంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్సై పురుషోత్తం చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోక్సో, న్యూ క్రిమినల్ లాస్, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తదితర వాటిపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ సొంతనిధులతో గుంతలు పూడ్చివేత

విశాలాంధ్ర-రావికమతం: నర్సీపట్నం-చోడవరం బి.ఎన్ రోడ్డులో కొత్తకోట గ్రామంలో పడ్డ భారీ గొయ్యిలను శనివారం కొత్తకోట మాజీ సర్పంచ్, టిడిపి మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి-గోవింద రావు సొంత నిధులతో ప్రొక్లెయిన్ సహాయంతో పూడ్చివేయించారు. గ్రామంలో రోడ్డు పూర్తి గా గోతులు మయంగా మారడంతో వాహన దారులు నానా అవస్థలు పడుతున్నారు దీనిపై స్పందించిన మాజీ సర్పంచ్ సొంత నిధులతో గ్రామ సరి హద్దులో అర్క్ బర్డ్ స్కూల్ దగ్గర నుంచి స్థానిక హెచ్ పి పెట్రోల్ బంక్ వరకు రోడ్డు మధ్యలో పడ్డ భారీ గోతులను గ్రావెల్ రప్పించి ప్రొక్లెయిన్ సహాయంతో కప్పించారు.

రగ్బీ ఖేలో ఇండియా జిల్లాస్థాయి క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర-అచ్యుతాపురం : అస్మిత రగ్బీ ఖేలో ఇండియా జిల్లాస్థాయి క్రీడాకారిల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు కూండ్రపు వెంకునా యుడు , అధ్యక్షులు డాక్టర్ ఎస్ఎస్ వి జగదీష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు . మండల కేంద్రమైన అచ్చుతాపురానికి కూతవేటు దూరంలో ఉన్న భోగాపురం క్రీడమైదానంలో ఉదయం 9 గంటలకు క్రీడాకారిల ఎంపికనిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన అండర్ 15 , అండర్-18, సీనియర్ మహిళల జట్లు ఈనెల 14న గుంటూరులో రాష్ట్రస్థాయి ఎంపిక జరుగుతుందన్నారు . ఈ పోటీల్లో గెలుపొందిన వారిని 27, 28 తేదీల్లో చెన్నైలోని జెయన్ స్టేడియంలో జరిగే సౌత్ జోనల్ అస్మిత లీగ్ పోటీల్లో పాల్గొంటారన ఆంధ్రప్రదేశ్ సంఘం ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు అన్నారు. అండర్-15 బాలికలు, అండర్- 18 సీనియర్ మహిళల విభాగంలో ప్రతి క్యాటగిరికి ముగ్గురి చొప్పున ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక కోసం గుంటూరు తీసుకువెళ్లనున్నారని వివరాలకు జిల్లా రగ్బీ అసోసియేషన్ సెక్రెటరీ కూండ్రపు నాగ వెంకట్రావు ఫో నం 8886141984 సంప్రదించాలన్నారు

దీర్ఘకాలిక భూ సమస్యల నివారణకు ప్రత్యేక చర్యలు

మండల ప్రత్యేక అధికారిణి సుజాత

విశాలాంధ్ర-రావికమతం : రావికమతం మండల స్థాయి సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన దీరకాలిక భూ వివాదం విచారణ వాయిదా పడింది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారిని సుజాత, తహసీల్దార్ అంబేద్కర్ మాట్లాడుతూ ప్రజా సమ స్యల పరిష్కార వేదికలో దీరకాలికంగా పరిష్కారం కానీ సమస్యలను మండల స్థాయి సమన్వ య కమిటీ లో విచారణ జరిపి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఇరు వర్గాల సమక్షంలో విచారణ చేపట్టి నట్టు వారు పేర్కొన్నారు. దీనిలో భాగంగా మండలంలో గుడివాడ కు చెందిన ఎం రాజబాబు, ఎం లక్ష్మి ల మధ్య, భూ వివాదం తో పాటు మేడి వాడకు చెందిన కె. బాబురావు, ఏ నరసింహారావు.మధ్య, కే బి పి అగ్రహారం చెందిన కె. సత్యవతి, చిన దేముడు ల మధ్య భూమి వివాదా నికి సంబంధించిన విచారణ చేపట్టామన్నారు. ఇరు వర్గాల వాదనలు మండల సమన్వ య కమిటీ విన్నారని ప్రభుత్వ సర్వేయర్ ఆధ్వ ర్యంలో ఇరు వర్గాల సమక్షంలో భూమి సర్వే చేయిస్తా మని వారికీ హామీ ఇచ్చా మని తెలిపారు. దీని ఆధారంగా తగిన నిర?యం తీసుకుంటామన్నారు.ఈ సమ న్వయ కమిటీలో మండల ఎంపిడిఓ మహేష్, ఎస్ఐ రఘువర్మ స్థానిక ప్రజా ప్రతి నిధులు ఉన్నారని వారు వివరించా రు.

పంచాయితీ కొళాయిల్లో తాగునీరుకి బదులు బురదనీరు

10వ వార్డు బానయ్య కోనేరు మహిళలు ఆందోళన

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం మేజర్ పంచాయితీ లో పదవ వార్డు బానయ్య కోనేరు ప్రాంతంలో పంచాయితీ కొళాయిల్లో తాగు నీటికి బదులు బురద నీరు వస్తోందని మహిళలు ఆరోపిస్తున్నారు. పంచాయితీ కళాయిల్లో తరచు బురద నీరు వస్తుందని ఆ నీటిని తాగడంతో ఆరోగ్యం క్షీణించడం, అంటు వ్యాధులకు గురవుతున్నామంటూ మహిళలు ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్నారు. తాగునీటి కొళాయిల్లో బురద నీరు వస్తుందని, పంచాయితీ అధికారులకు తెలియపరిచినను, కనీసం స్పందించ లేదని పదవ వార్డు ప్రజలు మహిళలు ఆరోపిస్తున్నారు. పరిశుభ్రమైన గుక్కెడు మంచినీళ్లు దొరక్క బానయ్య కోనేరు ప్రాంత నివాసితులు, ప్రజలు, మహిళలు అనేక అవస్థలు పడతున్నారని, పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి కొళాయిల్లో తాగు త్రాగేందుకు ఉపయోగపడే నీరు ఇప్పించి ప్రజల ప్రాణాలు ఆరోగ్యాన్ని కాపాడవలసిందిగా ..., బురద నీరు రాకుండా, మంచినీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి సోమధుల దేవి, స్థానిక నిర్వాసితులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజారోగ్యాన్ని కాపాడవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

బోటు ఇంజన్లు పంపిణీ

విశాలాంధ్ర -నక్కపల్లి: మండలంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద మత్స్యకారులకు బోట్ ఇంజిన్లు పంపిణీ చేశారు. ఈ మేరకు పాయకరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నక్కపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు కురందాసు నూకరాజు, వెలగా శ్రీను, నాయకత్వంలో జిల్లా మత్స్యకార అధికారిని విజయ, ఎంపీడీవో చైతన్య ఎఫ్‌డిఓ శృతి మత్స్యకార సీనియర్ నాయకులు గోసల తాతారావు, పిక్కి కొర్లయ్య, మెరుగు నాగేశ్వరరావు ఎంపిటిసి, రాజయ్యపేట గ్రామ పంచాయతీ గ్రామంలో10 ఇంజిన్లు టిడిపి పార్టీ నాయకులు ఇచ్చారు కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు, ఎంపిటిసి పిక్కి సత్తియ్య, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, పిక్కి దేముడు పూజారి, మైలపల్లి ప్రసాద్, పిక్కి లోవరాజు, పీక్కి కాశి, కారే లోవరాజు, చోడిపల్లి అప్పలరాజు, రాజయ్యపేట లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఇంజిన్లు అందజేసి ఉన్నారు.

ఆందోళనకు దిగిన పిఎసిఎస్ ఉద్యోగులు

విశాలాంధ్ర-చోడవరం: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) ఉద్యోగులు తమ అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలంటూ ఉద్యోగుల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం ఆందోళనకు దిగారు. ఈ మేరకు చోడవరం పి.ఎ.సి.ఎస్ అధ్యక్షుడు గూనూరు మూలు నాయుడుకు వినతి పత్రం అందజేశారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు దృష్టికి తమ సమస్యలు తీసుకు వెళ్లాల్సిందిగా ఉద్యోగులు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి సింహాచలం సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర- యలమంచిలి: యలమంచిలిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనగా 6.12.2025 తేదీ న మున్సిపల్ కమిషనర్ బజేఎస్‌పి రాజు సమక్షంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా స్థానిక రాళ్లచెరువు వద్ద పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ విజయ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మున్సిపల్ ఎఇ నానాజీ, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక , మానసిక ఆరోగ్యం

విశాలాంధ్ర-అచ్యుతాపురం : శారీరక , మానసిక ఆరోగ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని సీఐ చంద్రశేఖరరావు అన్నారు . శనివారం అచ్యుతాపురంలో కేంద్ర యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని మేరా యువ భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఫిట్ ఇండియా ఆటలు పోటీలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి. మహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యువత కోసం ఫిట్ ఇండియా ఉద్యమంలో భాగంగా దేశ వ్యాప్తంగా ఆటలు పోటీలను నిర్వహిస్తుందన్నారు . ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల అధినేత ధర్మిరెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ అచ్యుతాపురం వేదికగా మేరా యువ భారత్ ఆటలు పోటీలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆర్. లీలా ప్రసాద్ , మేరా యువ భారత్ వాలంటరీలు వీసం రమ్య తదితరులు పాల్గొన్నారు .

కొవ్వొత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర-మునగపాక: స్థానిక ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్థంతి సందర్భంగా కొవ్వొత్తుల ప్రదర్శన కార్యక్రమం శనివారం జరిగినది.ఈ కార్యక్రమంలో మునగపాక గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు,అంబేద్కరిజమే పునాది అధ్యక్షులు రాజాన బుజ్జిబాబు,అంబేద్కర్ యువజన సేవా సంఘం అధ్యక్షులు దిమ్మల శివ,బీలా శివ గణేష్,నూకరాజు,మోహన్ రావు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జోహార్ జోహార్ బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-గొలుగొండ : అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏ ఎల్ పురం మేజర్ పంచాయతీలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న గౌరవ లిడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌లి 69వ వర్ధంతి కార్యక్రమం గ్రామ సర్పంచ్ జిల్లా వైయస్సార్సీపి మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత మరియు స్థానిక అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించి పూలమాల ఆవిష్కరణతో ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు కాళ్ల సత్తిబాబు,కర్రి ప్రకాష్ రావు,కర్రి నర్సయ్య,మజ్జి. సత్యనారాయణ,కళ్లెం.దుర్గాప్రసాద్, గోకాడ.రాజు,కాళ్ళ సత్యవతి, దారకొండ మని మొదలగు స్త్రీలు పాల్గొన్నారు.

యువత అంబేద్కర్ ని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-కోటవురట్ల: నేటి యువత అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఆయన భారత దేశానికి అందించిన సేవలను ఆదర్శంగా తీసుకొని దేశ అభ్యున్నతికి పాటుపడాలని గ్రామ తెదేపా అధ్యక్షులు భీముని మాణిక్యాలరావు, తెదేపా యువ నాయకులు పురం నర్సింగరావు అన్నారు. శనివారం అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కైలాసపట్నం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. రాట్నాలపాలెం, చౌడువాడ, గొట్టివాడ, పందూరు, సుంకపూరు, జల్లూరు, ఎండపల్లి, బి కే పల్లి, పాములవాక, కే. వెంకటాపురం, తంగేడు గ్రామాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు ఆయా గ్రామాల దళిత సంఘాల నాయకులు గ్రామస్తులు పూలమాలతో ఘన నివాళులర్పించారు. అనంతరం కైలాసపట్నం గ్రామంలో భీముని మాణిక్యాలరావు పురం నరసింహారావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓటు హక్కు, విద్య హక్కు, వాక్ స్వతంత్రం హక్కు, సమానత్వం పెంపొందించే విధంగా రాజ్యాంగంలో పొందుపరచడం జరిగిందన్నారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను, ఆయన ఆలోచన విధానాన్ని అందుపుచ్చుకొని దేశ అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు కేటాయించి వారిని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, మహిళలు, యువత, ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర-పాయకరావుపేట: నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 69 వ వర్ధంతి దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష? స్వరూప్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించికుందాం - దేశాన్ని కాపాడుకుందాం అంటూ నినాదాలు చేశారు. దేశ భవిష్యత్తు కోసం ఆధునిక భారతావని సమత సమాజం నిర్మాణం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు అంబేద్కర్ అన్నారు. ప్రపంచం లోనే గొప్ప లిఖిత రాజ్యాంగంను దేశ పౌర సమాజానికి అందించిన మానవ హక్కుల ఉద్యమ పితామహుడు అంబేద్కర్ ఆశయాలను కేంద్ర, రాష్ట్ర మనువాద మాఫియా దోపిడీ పాలకులు కాలరాస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని రక్షించికోకపోతే దళిత బహుజన సమాజానికి భవిష్యత్తు లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు, రాష్ట్ర నాయకురాలు దాసరి అన్నపూర?, పట్టణ అధ్యక్షులు చిరుకూరి అర్జున్, కార్యదర్శి గంటా లోవరాజు, పట్టణ మహిళ అధ్యక్షురాలు బోడపాటి లక్ష్మీ, మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రామచంద్రరావు, అసెంబ్లీ ఇంచార్జ్ సాక రాధాకృష్ణ , జెక్కల సూరిబాబు, పెనుపోతుల సరస్వతి, వి.కుమారి తదితరులు పాల్గొన్నారు.

పదిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో అన్ని ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ విజయ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.చైతన్య అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తో పదవ తరగతి ఫలితాలు పై సమీక్ష నిర్వహించారు గత ఏడాది కంటే మెరుగైన ఉత్తీర్ణత శాతాన్ని సాధించే దిశగా కృషి చేయలన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఆమె మాట్లాడుతూ 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక తప్పనిసరిగా అమలు చేయాలని దీనిపై జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఆయా పాఠశాలలను సందర్శించి విద్యార్థుల ప్రగతిపై పరిశీలన చేస్తామని, ఆమె పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలోప్రధానోపాధ్యాయులను వారు పదవ తరగతికి ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులకు ఎటువంటి కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నారో ఆమె అడిగి తెలుసుకున్నారు .స్థానిక మండల విద్యాశాఖ అధికారి కే నరేష్, రుత్తల నాగన్న దొర, సీనియర్ ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు, ఆయా పాఠశాలల విద్యా ప్రగతి గురించి అమలు చేస్తున్న కార్యక్రమాలను ఆమెకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలాజీ ,శ్రీలక్ష్మి, చిన్న తల్లి బషీర్ ఖాన్ ,సంధ్యారాణి, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.